<u>స్థాయీ సంఘ సాధారణ సమావేశపు నోటీసు</u>

విజయవాడ నగరపాలక సంస్థ స్థాయీ సంఘ సాధారణ సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకు **ది.29-05-2025** గురువారం సాయంత్రం గం.04-00 లకు విజయవాడ నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ రూమ్ నందు జరుగును. కావున, సభ్యులందరూ హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 27-05-2025.

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

<u>ఎ జెం డా</u>

1/84- ది.12-05-2025 సోమవారం జరిగిన స్థాయీ సంఘ సాధారణ సమావేశపు తీర్మానములను ధృవపరచుట గురించి.

2/85- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 27వ డివిజన్ లో గల Ryves కాలువ నందు సీతారామపురం (కొత్త వంతెన) నుండి opposite బావాజీ పేట మూడవ లైన్ వరకు గల కట్టను సుందరీకరణ మరియు అభివృద్ధి చేయవలసినదిగా ఉన్నతాధికారులు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన Ryves కాలువ కట్ట సుందరీకరణ కొరకు ప్రతిపాదనను రూ..49.98 లక్షలతో అంచనాలు తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development and Beautification of Ryves canal bund from Seetharampuram (Kotha vantena) Bridge to opposite Bavaji peta 3rd lane in circle-II area. | 49.98 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.49.98 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD3(Parks)-108752/2025)

3/86- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 27వ డివిజన్ లో గల Ryves కాలువ నందు opposite బావాజీ పేట మూడవ లైన్ నుండి విజయ టాకీస్ వంతెన వరకు గల కట్టను సుందరీకరణ మరియు అభివృద్ధి చేయవలసినదిగా ఉన్నతాధికారులు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన Ryves కాలువ కట్ట సుందరీకరణ కొరకు ప్రతిపాదనను రూ.49.98 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development and Beautification of Ryves canal bund from opposite Bavaji peta 3rd lane to Vijaya talkies bridge in circle-II area. | 49.98 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.49.98 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD3(Parks) -108751/2025)

4/87- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలోని 41వ డివిజన్ పరిధిలో గల ఆశ్రమము వీధి లోని రోడ్డు ను NH-65 వాసవీ కళ్యాణమండపం రోడ్డు వరకు CC రోడ్డు నిర్మించవలసినదిగా గౌరవ 41వ డివిజన్ కార్పొరేటర్ గారు వారి లేఖ ద్వారా కోరియున్నారు. కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.49,95,000/-లు వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ పరిధిలో గల ఆశ్రమము వీధి లోని రోడ్డు కు NH-65 వాసవీ కళ్యాణమండపం రోడ్డు వరకు CC రోడ్డు నిర్మించుటకు. | 49.95 |
| | మొత్తము | 49.95 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.49,95,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-107873/2025)

5/88- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలోని 41వ డివిజన్ పరిధిలో గల బేతపూడి అరుణకుమారి వీధి లోని రోడ్డును NH-65 నుండి వాసవీ కళ్యాణమండపం రోడ్డు వరకు CC రోడ్డు నిర్మించవలసినదిగా గౌరవ 41వ డివిజన్ కార్పొరేటర్ గారు వారి లేఖ ద్వారా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.49,97,000/-లు వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ పరిధిలో గల బేతపూడి అరుణ కుమారి వీధిలోని రోడ్డు NH-65 నుండి వాసవీ కళ్యాణ మండపం రోడ్డు వరకు CC రోడ్డు నిర్మించుట. | 49.97 |
| | మొత్తము | 49.97 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.49,97,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-107912/2025)

6/89- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలోని 41వ డివిజన్ పరిధిలో గల బాజీ బాబా మందిర్ రోడ్డు కు CC రోడ్డు నిర్మించవలసినదిగా గౌరవ 41వ డివిజన్ కార్పొరేటర్ గారు వారి లేఖ ద్వారా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.45,14,000/-లు వచ్చియున్నది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | 41వ డివిజన్ పరిధిలో గల బాజీ బాబా మందిర్ రోడ్డు కు CC రోడ్డు నిర్మించుటకు. | 45.14 |
| | మొత్తము | 45.14 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.45,14,000/-లు విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-107867/2025)

7/90- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్ 1-పరిధిలోని 42వ డివిజన్ నందు గల టెలిఫోన్ కాలనీ మెయిన్ రోడ్డు కల్వర్ట్ నిర్మించుట మరియు డ్రైన్ గ్యాప్స్ ను పూర్తి చేయవలసిందిగా గౌరవ 42వ డివిజన్ కార్పొరేటర్ గారు వారి లేఖ ద్వారా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.28,88,000/- లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 42వ డివిజన్ నందు గల టెలిఫోన్ కాలనీ మెయిన్ రోడ్ కల్వర్ట్ నిర్మించుట మరియు డ్రైన్ గ్యాప్స్ ను పూర్తి చేయుటకు. | 28.88 |
| | మొత్తము | 28.88 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.28,88,000/- లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-107868/2025)

8/91- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 50వ డివిజన్‌లో గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతం లో డోర్ నెం.6-13/3-38 & 39 నుండి 6-13/3-24 వరకు ఉన్న రిటైనింగ్ వాల్ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. ఈ దెబ్బతినిన వాల్ వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని, లంకె సావిత్రమ్మ ఇంటి నుండి పోశయ సుబ్బారావు ఇంటి వరకు కొత్తగా రిటైనింగ్ వాల్, సి.సి. రోడ్ మరియు సైడ్ డ్రెయిన్ నిర్మించవలసినదిగా స్థానిక కార్పొరేటర్ గారు అభ్యర్థించారు.
ఈ మేరకు, కార్పొరేటర్ గారి సూచనల ప్రకారం సంబంధిత పనులకై అంచనాలు సిద్ధం చేయగా, SSR 2024-25 రేట్ల ఆధారంగా ఈ పనుల ఖర్చు మొత్తం రూ.31.41 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 50వ డివిజన్‌లో గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతం లో డోర్ నెం. 6-13/3-38 & 39 నుండి 6-13/3-24 వరకు ఉన్న రిటైనింగ్ వాల్ నిర్మాణం, సి.సి. రోడ్ మరియు సైడ్ డ్రెయిన్ నిర్మాణం చేయుటకు.<br>రిటైనింగ్ వాల్ పొడవు = 20.00m, ఎత్తు=6.50m.<br>సి.సి. రోడ్ పొడవు = 25.00m, వెడల్పు =3.50m.<br>సైడ్ డ్రెయిన్ పొడవు = 45.00 m. | 31.41 |
| | మొత్తము | 31.41 |

సదరు ఖర్చును అనగా రూ.31.41 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-108066/2025)

9/92- విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్-1 పరిధిలోని టెలిఫోన్ కాలనీ లో CC రోడ్డు నిర్మించవలసినదిగా టెలిఫోన్ కాలనీ ప్రెసిడెంట్ అసోసియేషన్ వారు లేఖ ద్వారా కోరియున్నారు.

కావున అధికారుల ఆదేశముల ప్రకారము సదరు పనికి అంచనాలు తయారు చేయగా SSR 2024-25 రేట్ల ప్రకారము రూ.26,35,000/-లు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | 42వ డివిజన్ నందు టెలిఫోన్ కాలనీలో CC రోడ్డు నిర్మించుట.<br>CC రోడ్డు: 185.00mt. | 26.35 |
| | మొత్తము | 26.35 |

పైన తెలిపిన పనికి తయారు చేసిన అంచనా విలువ రూ.26,35,000/-లు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను గౌరవ స్టాండింగ్ కమిటీ వారి ఆమోదమునకు ఉంచడమైనది.
(Rc.E6-107869/2025)

10/93- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 50వ డివిజన్‌లో గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతం లో డోర్ నెం. 6-13/3-41, కోండ్రు వారి స్ట్రీట్ వద్ద ఉన్న రిటైనింగ్ వాల్ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతింది. దీని వల్ల స్థానిక నివాసితులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని, కోండ్రు వారి వీధి నుండి కత్తి దుర్గారావు వీధి వరకు కొత్తగా రిటైనింగ్ వాల్ నిర్మించవలసినదిగా స్థానిక కార్పొరేటర్ గారు కోరియున్నారు.

ఈ మేరకు, కార్పొరేటర్ గారి సూచనల ప్రకారం సంబంధిత పనుల కొరకు అంచనాలు సిద్ధం చేయగా, SSR 2024-25 రేట్ల ఆధారంగా ఈ పనుల ఖర్చు మొత్తం రూ. 31.35 లక్షలు వచ్చియున్నది.

| Sl.No | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్-1 పరిధిలోని 50వ డివిజన్‌లో గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతం లో డోర్ నెం. 6-13/3-41, కోండ్రు వారి స్ట్రీట్ వద్ద కొత్త రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయుటకు.<br>రిటైనింగ్ వాల్ పొడవు = 25.00m, ఎత్తు=9.00m. | 31.35 |
| | మొత్తము | 31.35 |

సదరు ఖర్చును అనగా రూ. 31.35 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయి సంఘం వారి ముందుంచటమైనది.
(Rc.E6-108072/2025)

11/94- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంటు వారి సర్క్యులర్ RoC.No.349/2015-J2, Dt.31.12.2015 ప్రకారము రూ.5,00,000/- లు లోపు పనులను నామినేషన్ పద్ధతిపై చేపట్టుటకు స్థాయి సంఘము వారి ర్యాటిఫికేషన్ తీసుకొనవలసినదిగా తెలియచేసియున్నారు. గవర్నమెంట్ వారి ఉత్తర్వులను అనుసరించి విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం ది.01.08.2024 నుండి ది.31.03.2025 వరకు పరిపాలనా ఆమోదము పొందిన రూ.5,00,000/- లోపు నామినేషన్ పద్ధతిపై మరియు ఇతర పనులు పూర్తికాబడుటకు, వివిధ

గవర్నమెంట్ ప్రోగ్రాములకు, నిర్వహణ చేపట్టబడిన అత్యవసరమైన 240 పనుల వివరములు తయారు చేయడమైనది.

కావున, విజయవాడ నగరపాలక సంస్థ వర్క్స్ డివిజన్-3 ఇంజనీరింగ్ విభాగము నందు 2024-25 ఆర్థిక సంవత్సరము నందు టెక్నికల్ రిజిష్టరుల ప్రకారం పరిపాలనా ఆమోదము పొంది నామినేషన్ పద్ధతిపై చేపట్టబడిన అత్యవసరమైన 240 పనుల వివరములు జతపరచి స్థాయీ సంఘము వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.
(ఆర్.సి. EE3-111903/2024)

12/95- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధి లో కార్మిక నగర్ లో వున్న భవనము శిధిలావస్థలో ఉన్నందున ఆ భవనము తొలగించి కొత్త భవనము నిర్మించాల్సిన అవసరం ఉంది అని 2వ డివిజన్ కార్పొరేటర్ గారు రిప్రెజంటేషన్ ఇచ్చారు. కావున కొత్త భవనం నిర్మించడానికి అంచనాలు తయారు చేయటమైనది.

కావున ప్రజల అవశ్యకత దృష్ట్యా మరియు ఉన్నతాధికారుల ఆదేశముల మేరకు పైన తెలిపిన భవనము నిర్మించడానికి అంచనాలు తయారుచేసి ఈ క్రింద పట్టికలో పొందుపరచడమైనది.

| Sl. No. | Name of the Work | Estimate Amount in Rupees |
|---|---|---|
| 1 | Construction of New Building at Karmika Nagar Hill Area in 2nd Division of East constituency, Vijayawada. | 42,30,000.00 |

పైన తెలిపిన పనులకు అగు వ్యయం రూ .42,30,000/- లను విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల నుండి ఖర్చు చేయుటకు మరియు e – ప్రొక్యూర్మెంట్ పద్ధతిన టెండర్లు పిలిచి పనులు చేపట్టుటకు ఆమోదం కోరుచూ ప్రియాంబులు స్థాయి సంఘం వారి ముందు వుంచడమైనది.
(Rc.E4-109022/2025)

13/96- విజయవాడ నగర పాలక సంస్థ, సర్కిల్-3 పరిధిలో ఉన్న గాయత్రీ నగర్ మెయిన్ రోడ్డు లోని ప్రస్తుతం ఉన్న డ్రైను పాడైపోయినది. వర్షం వచ్చినపుడు గాయత్రీ`నగర్ మెయిన్ రోడ్డు ముంపుకు గురికావటం వలన నివాసితులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు. గాయత్రీ`నగర్ మెయిన్ రోడ్డులో ప్రస్తుతం పాడైపోయిన డ్రైను లోని ప్రవాహం కొంత భాగం అనగా కడియాల వెంకయ్య వీధి నుండి పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు వైపునకు, మిగిలిన భాగం గాయత్రి నగర్ Y - జంక్షన్ వైపు గల NH సర్వీస్ రోడ్డు లో గల డ్రైను కు వర్షపు నీరు ప్రవహించు చున్నది.

పాలిక్లినిక్ రోడ్డు లోని రెండు వైపులా ఉన్న డ్రైన్ ల ప్రవాహం, మథర్ థెరిస్సా జంక్షన్ నుండి NH సర్వీస్ రోడ్డు లో ఉన్న డ్రైన్ కు కలుస్తుంది. భారీ వర్షాల సమయంలో, సర్వీస్ రోడ్డు డ్రైన్ ప్రవాహం ఎక్కువ అయ్యి పాలీక్లినిక్ రోడ్డు నుండి వచ్చే వర్షపు నీటి ప్రవాహమునకు అడ్డుపడుట వలన పాలీక్లినిక్ రోడ్డు లలితా జ్యువెలరీ నుండి సర్వీస్ రోడ్డు వరకు ముంపుకు గురికావటం జరుగుతుంది. ఇటీవల కురిసిన వర్షాల సమయం లో VMC CE గారు, SE గారు మరియు EE గారు పర్యటన లో సదరు రోడ్డు ను పరిశీలించి పాలీక్లినిక్ రోడ్డు ఉత్తరం వైపు గల డ్రైను ప్రవాహమును గాయత్రీ నగర్ మెయిన్ రోడ్డు గుండా మళ్ళించుటకు అంచనాలు సిద్ధం చేసి ఆమోదం కొరకు సమర్పించవలసినదిగా ఆదేశించినారు. దీనివలన పాలీక్లినిక్ రోడ్డు నుండి వచ్చు వర్షపు నీరు ప్రవాహపు దూరం తగ్గి, సదరు రోడ్డు లోని వర్షపు నీటిని వేగంగా తొలగించటంతో పాటు ముంపును నివారించవచ్చు.

కావున సదరు ఆదేశానుసారం అంచనాలు SSR 2024-25 రేట్ల ప్రకారము తయారు చేయగా రూ.35.00 లక్షలు వచ్చియున్నది.

| Sl.No. | Name of the work | Estimate Amount in Lakhs |
|---|---|---|
| 1 | Construction of C.C. Drain to Gayatri Nagar Main Road from Polyclinic road D.No. 59-13-2/1 to Gayatri Nagar Y junction in 8th Division.<br>పొడవు = 400.00, vent -0.60. | 35.00 |
| | మొత్తము | 35.00 |

సదరు ఖర్చును అనగా రూ.35.00 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధుల బడ్జెట్ నందు ఖర్చు చేయుటకు అనుమతి కోరుతూ స్థాయీ సంఘము వారి ముందుంచటమైనది.
(Rc.E4-108711/2025)

14/97- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-3 ప్రాంతంలోని వెటర్నరీ కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్‌లో 1No 60HP, 2Nos 40HP మరియు 2Nos 20HP డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ మురుగునీటి పంపు సెట్‌లను 2010 సంII లో ఏర్పాటు చేసినారు. అలాగే విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగముగా పరీవాహక ప్రాంత గృహాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గుణదల చర్చి, గంగిరెడ్డుల దిబ్బ ప్రాంతం, ESI హాస్పిటల్ ప్రాంతం, లూర్దు నగర్, లయోలా కళాశాల వెనుక వైపు, ఎన్టీఆర్ కాలనీ మరియు వెటర్నరీ కాలనీ ప్రాంతాలు మొదలైన ఏరియాలు అన్ని వెటర్నరీ కాలనీ డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ క్రిందకు వచ్చును. ఈ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన భారీ వర్షాలు మరియు గాలుల కారణంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడవచ్చు. విద్యుత్ వైఫల్యాల సమయంలో పంపు సెట్లు పనిచేయవు మరియు వర్షపు నీరు మరియు మురుగునీరు పొంగి ప్రవహిస్తుందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.

దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం పైన పేర్కొన్న పంపు సెట్‌లను నిర్వహించడానికి తగిన డీజిల్ జనరేటర్ సెట్‌ను ఏర్పాటు చేయుటకు 160KVA డీజిల్ జనరేటర్ సెట్, డీజిల్ ఇంజిన్, ఆల్టర్నేటర్ మరియు ప్యానెల్ బోర్డ్ కోసం కాపర్ ప్లేట్ ఎర్తింగ్, సింగిల్ కోర్ 185 చదరపు mm కేబుల్, బేస్మెంట్ కాంక్రీట్ & ప్లాస్టరింగ్ మొదలైన వాటిని వెటర్నరీ కాలనీ డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ వద్ద ఆటో మెయిన్స్ ఫెయిల్యూర్ (AMF) ప్యానెల్‌తో 160KVA డీజిల్ జనరేటర్ సెట్ యొక్క సరఫరా ఇన్‌స్టలేషన్ టెస్టింగ్ మరియు కమీషన్" కోసం 2024-25 SSR రేట్లు మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST@18%, Qc@0.181%, Qc@18%పై GST మరియు NAC@0.1%తో సహా రూ.29,90,000/-లుగా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-107986/2025)

15/98- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-3 ప్రాంతంలోని Y.V. రావు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ లో 1No 150HP, 2Nos 75HP మరియు 2Nos 40HP డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ మురుగునీటి పంపు సెట్‌లను 2006 సంII లో ఏర్పాటుచేసినారు. అలాగే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధిలో భాగముగా పరీవాహక ప్రాంత గృహాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. స్టేట్ బ్యాంక్ కాలనీ-1&2, మొగల్రాజపురం, జమ్మి చెట్టు సెంటర్, అశోక్ నగర్, పకీర్ గూడెం, టీచర్స్ కాలనీ, నిర్మల కాన్వెంట్, PVP రోడ్ మరియు ఫిల్మ్ కాలనీ మొదలైన ఏరియాలు Y.V. రావు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ క్రిందకువచ్చును. ఈ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన భారీ వర్షాలు మరియు గాలుల కారణంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడవచ్చు విద్యుత్ వైఫల్యాల సమయంలో పంపు సెట్లు పనిచేయవు మరియు వర్షపు నీరు మరియు మురుగునీరు పొంగి ప్రవహిస్తుందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.

దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం పైన పేర్కొన్న పంపు సెట్‌లను నిర్వహించడానికి తగిన డీజిల్ జనరేటర్ సెట్‌ను ఏర్పాటు చేయుటకు 250KVA డీజిల్ జనరేటర్ సెట్, డీజిల్ ఇంజిన్, ఆల్టర్నేటర్ మరియు ప్యానెల్ బోర్డ్ కోసం కాపర్ ప్లేట్ ఎర్తింగ్,

సింగిల్ కోర్ 300 చదరపు mm కేబుల్, బేస్మెంట్ కాంక్రీట్ & ప్లాస్టరింగ్ మొదలైన వాటిని Y.V. రావు డ్రైనేజ్ పంపింగ్ స్టేషన్ వద్ద ఆటో మెయిన్స్ ఫెయిల్యూర్ (AMF) ప్యానెల్‌తో 250KVA డీజిల్ జనరేటర్ సెట్ యొక్క సరఫరా ఇన్‌స్టాలేషన్ టెస్టింగ్ మరియు కమీషన్" కోసం 2024-25 SSR రేట్లు మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST@18%, Qc@0.181%, Qc@18%పై GST మరియు NAC@0.1%తో సహా రూ.41,00,000/-లుగా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-107983/2025)

16/99- విజయవాడ శివారు జక్కంపూడి నందలి మురుగునీటి శుద్ధి ప్లాంటు (STP) ను అప్‌గ్రేడ్ చేయుటకు సంబంధించిన పనులను విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ చేపట్టుట జరిగినది. ప్రస్తుతం, జక్కంపూడి నందు రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (STPs) కలవు. ఈ రెండు ప్లాంట్ల మధ్య సుమారు 440 మీటర్ల పొడవుతో అంతర్గత రోడ్లు కలవు. ఈ అంతర్గత రోడ్లు కచ్చా రోడ్లుగా వుండుట వలన వర్షా కాలం నందు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నిర్వహణకు చాలా అసౌకర్యంగా వున్నది. మరియు అవసరమగు వాహనములు ప్లాంట్ లోపలికి ప్రవేశించుటకు కష్టంగా నున్నది.

కావున, ఈ రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల అంతర్గత రోడ్లను తారు రోడ్లుగా అభివృద్ధి పరచుటకు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అంచనాలు తయారు చేయుట జరిగినది. సదరు అంచనాలను SoR 2024-2025 రేట్లను అనుసరించి తయారుచేయగా, దాని విలువ రూ. 49.90 లక్షలు గా వచ్చినది. ఈ వ్యయమును విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్ట వలసి వున్నది.

పైన తెలుపబడిన అంశముల దృష్ట్యా, జక్కంపూడి నందు రెండు మురుగునీటి శుద్ధి ప్లాంట్ల నందలి అంతర్గత రోడ్లను తారు రోడ్లుగా (Providing BT Roads in Jakkampudi STPs area in Vijayawada Municipal Corporation) అభివృద్ధి పరచుటకు తయారుచేసిన అంచనా వ్యయము రూ.49.90 లక్షలు విజయవాడ నగర పాలక సంస్థ సాధారణ నిధులతో చేపట్టుటకు అవసరమగు పరిపాలన అమోదము కొరకు స్థాయి సంఘము వారి ముందు ఉంచటమైనది.
(Rc.E9 –108070/2025)

17/100- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-2 ప్రాంతంలోని సీతారామపురం డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ లో 2No's of 50HP, 1No 80HP, 1No 75HP డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ మురుగునీటి పంపు సెట్‌లను 2010 సంII లో ఏర్పాటు చేసినారు. అలాగే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధిలో బాగముగా పరీవాహక ప్రాంత గృహాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. గిరిపురం, మాచవరం, దుర్గాపురం, సంగీత కళాశాల నుండి గులాబీ తోట, పాత బస్ స్టాండ్, గవర్నర్‌పేట, దుర్గా అగ్రహారం, రామమందిరం, ఏలూరు రోడ్డు, మ్యూజియం రోడ్డు, డోర్నకల్ రోడ్డు, సూర్యరావుపేట నుండి అజిత్ సింగ్ మొదలైన ఏరియాలు సీతారామపురం డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ క్రిందకువచ్చును. ఈ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన భారీ వర్షాలు మరియు గాలుల కారణంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడవచ్చు విద్యుత్ వైఫల్యాల సమయంలో పంపు సెట్లు పనిచేయవు మరియు వర్షపు నీరు మరియు మురుగునీరు పొంగి ప్రవహిస్తుందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.

దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం పైన పేర్కొన్న పంపు సెట్‌లను నిర్వహించడానికి తగిన డీజిల్ జనరేటర్ సెట్‌ను ఏర్పాటు చేయుటకు 200KVA డీజిల్ జనరేటర్ సెట్, డీజిల్ ఇంజిన్, ఆల్టర్నేటర్ మరియు ప్యానెల్ బోర్డ్ కోసం కాపర్ ప్లేట్ ఎర్తింగ్, సింగిల్ కోర్ 185 చదరపు mm కేబుల్, బేస్మెంట్ కాంక్రీట్ & ప్లాస్టరింగ్ మొదలైన వాటిని సీతారామపురం డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ వద్ద ఆటో మెయిన్స్ ఫెయిల్యూర్ (AMF) ప్యానెల్‌తో 200KVA డీజిల్ జనరేటర్ సెట్ యొక్క సరఫరా ఇన్‌స్టాలేషన్ టెస్టింగ్ మరియు కమీషన్" కోసం 2024-2025 SSR రేట్లు మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST@18%, Qc@0.181%, Qc@18% పై GST మరియు NAC@0.1% తో సహా రూ.36,60,000/-లుగా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-108044/2025)

18/101- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో సర్కిల్-2 ప్రాంతంలోని ముత్యాలంపాడు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ లో 2No's of 30HP, 2No's of 60HP DVD డ్రై పిట్ వర్టికల్ డ్రైవ్ (DVD) నాన్-క్లాగ్ మురుగునీటి పంపు సెట్‌లను 2010 సంll లో ఏర్పాటుచేసినారు. అలాగే విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్‌లో అభివృద్ధిలో భాగముగా పరీవాహక ప్రాంత గృహాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. గాంధీ నగర్, సత్యనారాయణపురం, ముత్యాలంపాడు నుండి అజిత్ సింగ్ నగర్ మొదలైన ఏరియాలు ముత్యాలంపాడు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ క్రిందకువచ్చును. ఈ ప్రస్తుత వాతావరణ పరిస్థితుల వలన భారీ వర్షాలు మరియు గాలుల కారణంగా విద్యుత్తు అంతరాయం ఏర్పడవచ్చు విద్యుత్ వైఫల్యాల సమయంలో పంపు సెట్లు పనిచేయవు మరియు వర్షపు నీరు మరియు మురుగునీరు పొంగి ప్రవహిస్తుందని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు.

దీనిపై ఎగ్జిక్యూటివ్ అథారిటీ సూచనల ప్రకారం పైన పేర్కొన్న పంపు సెట్‌లను నిర్వహించడానికి తగిన డీజిల్ జనరేటర్ సెట్‌ను ఏర్పాటు చేయుటకు 160KVA డీజిల్ జనరేటర్ సెట్, డీజిల్ ఇంజిన్, ఆల్టర్నేటర్ మరియు ప్యానెల్ బోర్డ్ కోసం కాపర్ ప్లేట్ ఎర్తింగ్, సింగిల్ కోర్ 185 చదరపు mm కేబుల్, బేస్మెంట్ కాంక్రీట్ & ప్లాస్టరింగ్ మొదలైన వాటిని ముత్యాలంపాడు డ్రైనేజీ పంపింగ్ స్టేషన్ వద్ద ఆటో మెయిన్స్ ఫెయిల్యూర్ (AMF) ప్యానెల్‌తో 160KVA డీజిల్ జనరేటర్ సెట్ యొక్క సరఫరా ఇన్‌స్టాలేషన్ టెస్టింగ్ మరియు కమీషన్" కోసం 2024-2025 SSR రేట్లు మరియు స్థానిక కొటేషన్ రేట్ల ఆధారంగా తయారు చేసిన అంచనా GST@18%, Qc@0.181%, Qc@18% పై GST మరియు NAC@0.1% తో సహా రూ. 29,90,000/-లుగా వచ్చిన మొత్తమును నగర పాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుంచి వెచ్చించుటకు పరిపాలనా అనుమతి కొరకు స్థాయి సంఘము వారి ముందుంచడమైనది.
(ఆర్.సి.ఇ3-108030/2025)

19/102- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 42వ డివిజన్ లో ఓల్డ్ పోలీస్ స్టేషన్ ప్రక్కన, హెచ్.బి కాలనీ నందు గల పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా ఉన్నత అధికారులు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన పార్కునకు కాంపౌండ్ వాల్, వాకింగ్ ట్రాక్, వాటర్ సప్లై, గ్రీనరీ, ఆట పరికరాలు మరియు జిమ్ పరికరాలు ఏర్పాటు చేసి అభివృద్ధి కొరకు రూ.46.63 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development of open site with Compound wall, Walking track, Water Supply, Greenery, Play and Gym Items Beside Old Police Station at HB Colony in 42nd Division in Circle-I area. | 46.63 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.46.63 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III (Parks)-109048/2025)

20/103- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 63వ డివిజన్ తెలుగు తల్లి పార్క్ నందు ఇన్ డోర్ షటిల్ కోర్ట్ నిర్మించవలసినదిగా స్థానిక ప్రజలు కోరటమైనది.
పైన పేర్కొనబడిన ఇన్ డోర్ షటిల్ కోర్ట్ నిర్మాణం కొరకు ప్రతిపాదనను రూ. 67.00 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of indoor shuttle court at Telugu thalli park ward-63 in Circle-II area. | 67.00 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.67.00 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయీ సంఘం వారిని కోరడమైనది.
(Rc.E3-PD3(Parks)-109170/2025)

21/104- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 43వ డివిజన్ లో LIC బిల్డింగ్, హెచ్.బి కాలనీ నందు గల పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా ఉన్నత అధికారులు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన పార్కునకు వాకింగ్ ట్రాక్, వాటర్ సప్లై, ఆట పరికరాలు మరియు జిమ్ పరికరాలు మరియు గ్రీనరీ ఏర్పాటు చేసి అభివృద్ధి కొరకు రూ.37.45 లక్షలతో అంచనాలు తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Walking track, Water Supply, Gym and Play items and Avenue Plantation in North Side and South Side vacant sites near LIC Building at HB Colony, Bhavanipuram in 43rd Division in Circle–1 Area. | 37.45 |

పైన పేర్కొన బడిన పనికి గాను అంచనా విలువ రూ.37.45 లక్షలు సాధారణ నిధులు నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకుస్థా యి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III (Parks)-109050/2025)

22/105- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-3 పరిధిలో 4వ డివిజన్ లో ఫిల్మ్ కాలనీ నందు గల పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా ఉన్నత అధికారులు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన పార్కునకు కాంపౌండ్ వాల్, ఆట పరికరాలు మరియు జిమ్ పరికరాలు, గ్రీనరీ, బెంచీలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేసి అభివృద్ధి కొరకు రూ.49.05 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Development of Film Colony Park, 4th Division in Circle-3 area. | 49.05 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.49.05 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III (Parks)-109039/2025)

23/106- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 60వ డివిజన్ వాంబే కాలనీ G-బ్లాక్ నందు గల ఖాళీ స్థలం లో పార్కు ఏర్పాటు చేసి తగు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా గౌరవ వార్డ్ కార్పొరేటర్ గారు కోరడమైనది.

పైన పేర్కొనబడిన పని కొరకు ప్రతిపాదనను రూ.49.90 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Walking track, Cricket court,Water Supply, Play items and greenery for Vacant site at Vambay colony G-Block Ward-60 in Circle - 2 Area | 49.90 |

పైన పేర్కొన బడిన పనికి గాను అంచనా విలువ రూ.49.90 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III (Parks)-109172/2025)

24/107- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 60వ డివిజన్ వాంబే కాలనీ F-బ్లాక్ నందు గల ఖాళీ స్థలం లో పార్కు ఏర్పాటు చేసి తగు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయవలసిందిగా గౌరవ వార్డ్ కార్పొరేటర్ గారు కోరడమైనది.

.

పైన పేర్కొనబడిన పని కొరకు ప్రతిపాదనను రూ.45.10 లక్షలతో అంచనాలు తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Walking track,Water Supply ,Open Gym and greenery for Vacant site at F-Block Vambay Colony Ward-60 in Circle - 2 Area. | 45.10 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.45.10 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III (Parks)-109173/2025)

25/108- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 27వ డివిజన్ గులాబీతోట నందు గల పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా గౌరవ విజయవాడ సెంట్రల్ శాసన సభా సభ్యులు కోరటమైనది.

పైన పేర్కొనబడిన పార్క్ అభివృద్ధి కొరకు ప్రతిపాదనను రూ.49.72 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing pathway repairs, water supply pipe line, toilets and watchman room to Gulabi thota park at ward-27 in Circle 2 area. | 49.72 |

పైన పేర్కొన బడినపనికి గాను అంచనా విలువ రూ.49.72లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD3(Parks)-109174/2025)

26/109- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 36వ డివిజన్ లో నందు గల చిట్టూరి విశ్వేశ్వరయ్య పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా ఉన్నత అధికారులు ఆదేశించటమైనది.

పైన పేర్కొనబడిన పార్క్ అభివృద్ధి కొరకు ప్రతిపాదనను రూ.36.30 లక్షలతో అంచనాలు తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Construction of watchmen room and providing footpath repairs for Chitturi visvesvarayya park at ward-36 in Circle-II area. | 36.30 |

పైన పేర్కొనబడిన పనికి గాను అంచనా విలువ రూ.36.30 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD3(Parks)-109175/2025)

27/110- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-II పరిధిలో 28వ డివిజన్ లక్ష్మి నగర్ ప్రాంతం లోనిG.V.S శాస్త్రిపార్క్ అభివృద్ధి చేయవలసిందిగా ఉన్నత అధికారులు ఆదేశించటమైనది.

పైన పేర్కొనబడిన పార్క్ అభివృద్ధి కొరకు ప్రతిపాదనను రూ.41.46 లక్షలతో అంచనాలు తయారు చేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Renovation of the skating track, repairs and painting to the compound wall, and Providing greenery to G.V.S. Sastry Park, at 28th Division in Circle-II area. | 41.46 |

పైన పేర్కొన బడినపనికి గాను అంచనా విలువ రూ.41.46 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరు ప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకు స్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III (Parks)-109177/2025)

28/111- విజయవాడ నగర పాలక సంస్థ సర్కిల్-I పరిధిలో 42వ డివిజన్ లో శివాలయం వీధి పశ్చిమ వైపు పార్క్, హెచ్.బి కాలనీ నందు గల పార్క్ అభివృద్ధి చేయవలసిందిగా ఉన్నత అధికారులు ఆదేశించియున్నారు.

పైన పేర్కొనబడిన పార్కునకు వాకింగ్ ట్రాక్, ఆట పరికరాలు మరియు గ్రీనరీ ఏర్పాటు చేసి అభివృద్ధి కొరకు రూ.42.40 లక్షలతో అంచనాలు తయారుచేయడమైనది.

| Sl. No. | Name of the work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1 | Providing Walking track, Children Play Items and Avenue Plantation in Shivalayam Street West Side Park at HB Colony, Bhavanipuram in 42nd Division in Circle-1 Area. | 42.40 |

పైన పేర్కొన బడిన పనికి గాను అంచనా విలువ రూ.42.40 లక్షలు సాధారణ నిధుల నుండి మంజూరు చేయుటకు సదరుప్రతిపాదనను పరిపాలన ఆమోదము కొరకుస్థాయి సంఘము వారిని కోరడమైనది.
(Rc.E3-PD-III (Parks)-109046/2025)

29/112- విజయవాడ నగరపాలక సంస్థ సంబంధించిన జనరల్ మరియు విద్య మొదలగు పద్దుల యొక్క ది.01-05-2025 నుండి ది.15-05-2025వ తేదీ వరకు ముగియు కాలమునకు జమా ఖర్చుల వివరములు స్థాయీ సంఘం వారి సమావేశమునకు రికార్డు చేయు నిమిత్తము ఉంచుతూ దీనితో జతపరచడమైనది.
[Rc.E.O.A. No.1/96 (B2)]

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:
స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయరు గారికి,
స్థాయీ సంఘ సభ్యులకు.

నకలు: డిప్యూటీ మేయరు గార్లకు,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, అందరు అధికారులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, కమీషనరు గారి టేబులునకు,
,, నోటీసు బోర్డునకు.

**<u>ది.29-05-2025 గురువారం సాయంత్రం గం.4-00 లకు జరుగు స్థాయీ సంఘ సాధారణ సమావేశములో స్థాయీ సంఘ ఛైర్ పర్సన్ మరియు మేయర్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు</u>**

***

30/113- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని మాజీ సైనిక ఉద్యోగి/వితంతువు/సర్వీసు లో వున్న వారి సొంత భవనములకు గవర్నమెంటు వారి ఉత్తర్వులు నెం. G.O.Ms.No.198, MA&UD Department of Andhra Pradesh, dt.24-11-2020 ప్రకారము అస్సెస్స్ మెంట్ నెం. 1073243056 నకు ఆస్తిపన్ను మినహాయింపు ఇవ్వవలసినదిగా శ్రీ డి.బజరంగీ, మాజీ సైనిక ఉద్యోగి కోరియున్నారు.

